రేపటి నుంచి ఉచిత విద్యుత్‌కు జీరో బిల్ రీడింగ్

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 28: గృహజ్యోతి పథకం కింద ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులకు మార్చి 1వ తేదీనుంచి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ జీరో బిల్ రీడింగ్ తీయనున్నట్లు విద్యుత్ శాఖ జిల్లా ఎస్ఈ శేషారావు తెలిపారు. తెల్ల రంగు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, విద్యుత్ కనెక్షన్ నంబర్ అందించిన వారు అర్హులని, వివరాలు ఇవ్వని వారు మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలని తెలిపారు.

నాలుగేళ్ల తర్వాత 'ఫిబ్రవరి 29' వేడుకలు

కోటపల్లి, ఫిబ్రవరి 28 : నాలుగేళ్లకోసారి వచ్చే లీప్ సంవత్సరం రానే వచ్చింది. ఈ రోజు(ఫిబ్రవరి 29) ప్రత్యేక దినం నాలుగేళ్లకోసారి మాత్రమే వస్తుంది. పుట్టినరోజు, పెళ్లిరోజు, ఇతర కార్యక్రమాలు జరుపుకునేవారు ఉత్సాహంగా వేడుకలను నిర్వహించుకునేందుకు సిద్ధం అవుతున్నారు. మళ్లీ ఫిబ్రవరిలో 29వ తేదీ రావాలంటే 2028 వరకు ఆగాల్సిందే.

హైకోర్టు ఏజీగా శ్రీనివాస్

కలగూర శ్రీనివాస్

భీమారం, ఫిబ్రవరి 28 : భీమారం మండల కేంద్రంలోని జయశంకర్ కాలనీకి చెందిన కలగూర శ్రీనివాస్ రాష్ట్ర హైకోర్టు ఏజీగా నియమితులయ్యారు. తెలంగాణ సర్కారు నియమించిన 44 మంది ఏజీపీలలో కలగూర శ్రీనివాస్ ఒకరు. ఆయన మూడేళ్ల కాలం పాటు పదవిలో కొనసాగనున్నారు. శ్రీనివాస్ ఉస్మానియా యునివర్సిటీలో ఎల్ఎల్బీ (ఎల్ఎల్ఎం) పూర్తి చేశారు. ఆయనను గ్రామస్తులు అభినందించారు.

సైకిళ్ల పంపిణీ

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 28: స్నేహా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జైపూర్ మండలంలో ముదికుంట ప్రభుత్వ పాఠశాలలో ఆరుగురు విద్యార్థులకు సైకిళ్లను బుధవారం అందజేశారు. అమెరికాకు చెందిన సూర్య పులిపాటి, దీపా వాసుదేవ్, బెంగళూర్‌కు చెందిన బేబి ఈర, హైదరాబాద్‌కు చెందిన ఉషా ఓం ప్రకాశ్, కృష్ణప్రియ, చంద్ర ప్రకాశ్, దోమకుంట్ల హిమంక్ వర్షా, కార్తీక్ కలిసి పాఠశాలకు 6 సైకిళ్లనుఅందజేసినట్లు చైర్మన్ కేవీ.ప్రతాప్ తెలిపారు. ఈ కార్యక్రమములో హెచ్ఎం రాజగోపాల్, ఉపాధ్యాయులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

బెల్లంపల్లి రూరల్: గురుకుల బాలుర కళాశాలలో సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

రామకృష్ణాపూర్ : ప్రాజెక్ట్‌ను వివరిస్తున్న విద్యార్థులు

కాసిపేట : ముత్యంపల్లి పాఠశాలలో ప్రదర్శనలను పరిశీలిస్తున్న అధికారులు

ఘనంగా సైన్స్ డే

- ఆకట్టుకున్న విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలు
- అభినందించిన అధికారులు, ఉపాధ్యాయులు

మంచిర్యాల టౌన్ : విద్యార్థినికి బహుమతి అందిస్తున్న డీఈవో యాదయ్య, సీపీవో సత్యం

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 28: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సైన్స్ కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య అధ్యక్షతన, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రణాళిక అధికారి జీ సత్యం హాజరయ్యారు. సర్.సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వినూత్న పద్ధతిలో సైన్స్ అధికారి రసాయన చర్యలు ద్వారా జాతీయ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జీ సత్యం మాట్లాడుతూ సర్ సీవీ రామన్‌ను స్ఫూర్తిగా తీసుకొని భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో జిజ్ఞాసను పెంపొందించడానికి జిల్లా సైన్స్ కేంద్రం ఏర్పాటు చేశామని, 233 పాఠశాలల్లో దాదాపు 17090 మంది విద్యార్థులకు జిజ్ఞాస సంచార ప్రయోగశాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సైన్స్ అధికారి మధుబాబు స్థానిక బాలికల పాఠశాల, బాలుర పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు 'నూతన ఆవిష్కరణలు సమాజానికి ఉపయుక్తం' అనే అంశంపై సెమినార్లు నిర్వహించారు. వినూత్నమైన నూతన ఆవిష్కరణలను విద్యార్థులకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల విద్యాధికారి జాడిపోచయ్య, డిప్యూటీ ఎస్వో రాజేందర్, సైన్స్ కేంద్ర ఇన్‌స్ట్రక్టర్ సాయి, సంపత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాసిపేట : మోడల్ స్కూల్‌లో ప్రాజెక్టులను పరిశీలిస్తున్న అధికారులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ..

మంచిర్యాలలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.చక్రపాణి అధ్యక్షతన నేషనల్ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ అకాడమిక్ సైన్సెస్ (టీఏఎస్) తరపున ప్రొఫెసర్ వీ.కిషన్ , స్పీకర్ గా ప్రొఫెసర్ వీ.ఎస్ రాజు వ్యవహరించారు. సైన్స్ పాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన డిబేట్, ఎలక్యూషన్, అండ్ క్విజ్ పోటీలలో విజయం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ ఎం కిశోర్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ సీహెచ్ శ్రీనివాస్ , కే.ప్రేమలత, జాడి మహేశ్ కుమార్, వీ కరుణాకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జన్నారంలో..

జన్నారం, ఫిబ్రవరి 28 : నేషనల్ సైన్స్ డే సందర్భంగా మండల కేంద్రంలోని స్లేట్స్ హైస్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్, రక్తదాన కార్యక్రమాన్ని స్లేట్ గ్రూప్ అఫ్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీఈవో అఫ్ అంతరిక్ష ఇండియా(హైదరాబాద్)ఇసాన్ దుబేతో పాటుగా తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన 383 ప్రాజెక్టులను పరిశీలించి అభినందించారు. కలమడుగు గ్రామంలో వివేకానంద పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, యాదగిరి స్వదేశిరావు, ఏ సతీశ్ వీక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్, ఆర్ఐ భాను చందర్‌నాయక్, స్లేట్స్ హైస్కూల్ వ్యవస్థాపకుడు ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ ఏనుగు రజితారెడ్డి, ప్రిన్సిపాల్ మరియా, ఉపాధ్యాయులు బచ్చలి కృష్ణ, రంజిత్, రాజన్న, రిజ్వాన్, భానుచందర్, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లిలో..

కోటపల్లి, ఫిబ్రవరి 28 : కోటపల్లి మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ హరిత, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం లావణ్య, వార్డెన్ సుమలత ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. సైన్స్ ప్రాముఖ్యతను తెలుపుతూ కోటపల్లి కస్తూర్బా గాంధీ విద్యార్థులు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి.

తవక్కల్ స్కూల్‌లో..

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 28: జాతీయ సైన్స్ డే పురస్కరించుకొని రామకృష్ణాపూర్‌లోని తవక్కల్ ఉన్నత పాఠశాలలో తవక్కల్స్ స్కిల్ డేను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ తవక్కల్స్ స్కిల్ డేలో విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో కలిపి 300 వరకు ప్రాజెక్ట్స్ నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ ఎస్ఐ జీ రాజశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, తవక్కల్ విద్యా సంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ హాజరై ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్ట్‌లను చూసి వారిని అభినించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, నాయకులు గాండ్ల సమ్మయ్య, గోపతి రాజయ్య, అల్గుల సత్తయ్య, రామిడి కుమార్, మహంకాళి శ్రీనివాస్, పొలం సత్తయ్య, ఎర్రబెల్లి రాజేశ్, సత్యపాల్, పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సమాజానికి సైన్స్ ఉపాధ్యాయులు అవసరం

బెల్లంపల్లిరూరల్, ఫిబ్రవరి 28: సమాజానికి సైన్స్ ఉపాధ్యాయులు అత్యంత అవసరమని బెల్లంపల్లి సీవోఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు అన్నారు. కళాశాలలో సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. భౌతిక శాస్త్ర పితామహుడు సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బయాలజీ, భౌతిక,రసాయనశాస్త్రం విభాగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

కాసిపేట సంక్షేమ గురుకుల కళాశాలలో..

కాసిపేట బాలుర సంక్షేమ గురుకుల కళాశాలలో విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్లు ఆకట్టుకున్నాయి. వారిని ప్రిన్సిపాల్ ఊటూరి సంతోష్‌కుమార్ అభినందించారు. క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్రవంతి, సైన్స్ ఉపాధ్యాయులు వాహిని, నీలిమ, తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ముత్యంపల్లి పాఠశాలలో..

కాసిపేట, ఫిబ్రవరి 28 : కాసిపేట మండలంలోని ముత్యంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ ప్రారంభించారు. సైన్స్ ప్రదర్శనలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో నాగరాజు, ఉపాధ్యాయులు బండ శాంకరి, జ్యోతి, పుష్పలత, పల్లె కృష్ణగోపాల్‌రావు, మాధవీలత, అర్చన, విద్యార్థులు పాల్గొన్నారు.

దండేపల్లిలో..

దండేపల్లి, ఫిబ్రవరి28: దండేపల్లి మండల కేంద్రంతో పాటు వెల్గనూర్, కస్తూర్బా విద్యాలయం, ద్వారక జడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్స్ పితామహుడు సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, సోలార్ వినియోగం, జీవ వైవిధ్యం, సేంద్రియ వ్యవసాయం, తదితర అంశాలపై క్విజ్, వ్యాసరచన, ఉపన్యాస, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెల్లంపల్లిలో..

బెల్లంపల్లి, ఫిబ్రవరి 28 :బెల్లంపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సైన్స్ దినోత్సవంలో ప్రిన్సిపాల్ టీఎస్. ప్రవీణ్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో..

కాసిపేట, ఫిబ్రవరి 28 : కాసిపేటలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులను చూసి ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, తహసీల్దార్ భోజన్న, ప్రిన్సిపాల్ అందె నాగ మల్లయ్య అభినందించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కన్నెపల్లిలో..

కన్నెపల్లి, ఫిబ్రవరి 28 : కన్నెపల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు సైన్స్‌పై వ్యాసరచన, రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెన్నూర్ పట్టణంలో..

చెన్నూర్ రూరల్, ఫిబ్రవరి 28: మండలంలో బుధవారం కిష్టంపేటలో డిగ్రీ కళాశాల, ఆస్నాద్ గ్రామంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఆస్నాద్ పాఠశాల హెచ్ఎం అనురాధ, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దండేపల్లిలో వైజ్ఞానిక ప్రదర్శనలను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

జన్నారం : ఎగ్జిబిషన్ పరిశీలిస్తున్న సీఈవో ఇసాన్ దుబే

కోటపల్లి : వేడుకల్లో పాల్గొన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థులు, ఉపాధ్యాయులు

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి అనిత

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 28: మార్చి 3న బూత్‌లలో, 4,5 తేదీల్లో ఇంటింటా పోలియో చుక్కలు వేసే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంలో అంగన్‌వాడీ ఉద్యోగులది కీలకపాత్ర అన్ని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి అనిత అన్నారు. బుధవారం మంచిర్యాల మున్సిపాలిటీ మెప్మా సమావేశ హాలులో నిర్వహించిన పల్స్ పోలియో శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మూడో తేదీన ఆయా ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన బూత్‌లతో పాటు, నాలుగు, ఐదు తేదీల్లో ఇంటింటికీ తిరుగుతూ ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ముస్తాఫా, అశోక్, సీహెచ్ రామమూర్తి, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్‌యూనిట్ అధికారి నాందేవ్, సీడీపీవో విజయలక్ష్మి, సీవో అరుణ, ఏఎన్ఎంలు దివ్య, శైలజ, స్వప్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాల పరిశీలన

పర్యవేక్షిస్తున్న బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్

మందమరి రూరల్, ఫిబ్రవరి 28 : మందమర్రి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు, ప్రభుత్వ మోడల్ పాఠశాలలో కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ మండల తహసీల్దార్ చంద్రశేఖర్ తో పాటు డిప్యూటీ తహసీల్దార్ రవీందర్, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ పర్యవేక్షించారు.

నెల రోజులు కీలకం

బెల్లంపల్లి, ఫిబ్రవరి 28: పదో తరగతి వార్షిక పరీక్షల కోసం విద్యార్థులకు రానున్న నెల రోజులు కీలకమని ఎంఈవో మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బెల్లంపల్లిలోని సింగరేణి కళావేదికలో బుధవారం ప్రభుత్వ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీవో భిక్షపతి, సెక్టోరియల్ అధికారి సత్యనారాయణ మూర్తి, సమన్వయకర్తలు ఎంపీవో శ్రీనివాస్, ఎంపీడీవో మహేందర్, విద్యాశాఖ కో ఆర్డినేటర్ చౌదరి, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్షలంటే భయం వద్దు

కన్నెపల్లి, ఫిబ్రవరి 28 : పరీక్షలంటే భయపడవద్దని, ఒత్తిడికి గురి కాకుండా రాయాలని భీమిని ఎంపీడీవో గంగామోహన్ సూచించారు. భీమిని మండలంలోని రాంపూర్ రైతు వేదికలో బుధవారం భీమిని, కన్నెపల్లి కేజీబీవీల్లోని పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి సుమలత, హెచ్ఎంలు రమేశ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజీయే రాజమార్గం

లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న సివిల్ జడ్జి పీ రవి

చెన్నూర్ టౌన్, ఫిబ్రవరి 23 : రాజీ పడడమే రాజమార్గమని సివిల్ జడ్జి పీ.రవి సూచించారు. సుప్రీం కోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు చెన్నూర్ పట్టణంలోని సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో సివిల్ జడ్జి రవి ఆధ్వర్యంలో బుధవారం లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. కోర్టు పరిధిలోని 402 కేసులు పరిష్కారానికి పరిగణలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశ్వర్లు, పట్టణ సీఐ రవికుమార్, కోటపల్లి సీఐ, ఎస్ఐలు సుధాకర్ రావు, రాజేందర్, జైపూర్ ఎస్ఐ ఉపేందర్, అసోసియేషన్ సభ్యులు, తదితరులున్నారు.

బెల్ట్‌షాపులు, నాటు సారా తయారీని అరికట్టాలి

బెల్లంపల్లిరూరల్, ఫిబ్రవరి 28: బెల్లంపల్లి మండలంలోని పలు గ్రామాల్లో నాటుసారా తయారీ, విచ్చల విడిగా నడుస్తున్న బెల్టుషాపులను అరికట్టాలని బుధవారం ఎంపీపీ గోమాస శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన బెల్లంపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు డిమాండ్ చేశారు. మాల గురిజాల, తాళ్ల గురిజాల గ్రామాల్లో నాటు సారా తయారీ, విక్రయాలు చేస్తున్నారని ఎంపీటీసీ శకుంతల, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ చాంద్‌పాషా ఆరోపించారు. బెల్ట్‌షాపుల నిర్వాహకులు, నాటు తయారీదారులపై చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్ఐ వెంకటేశ్ తెలిపారు. కన్నాల జాతీయ రహదారిపై నీలిమ వైన్స్‌కు అనుమతి ఎలా ఇచ్చారని ఆకెనపల్లి ఎంపీటీసీ పొట్లపల్లి సుభాష్‌రావు నిలదీశారు. దీనిపై విచారించి చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్ఐ తెలిపారు. తాగునీరు సక్రమంగా అందడం లేదని ఎంపీటీసీ పొట్లపల్లి సుభాష్‌రావు మిషన్‌భగీరథ ఏఈ త్రినాథ్ దృష్టికి తీసుకువచ్చారు. మాలగురిజాలలో అంగన్‌వాడీ భవనం ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ శకుంతల కోరారు. రూ.1.25 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పంచాయతీరాజ్ శాఖ ఏఈ విశ్వకుమార్ తెలిపారు. ఎంపీపీ, జడ్పీ వైస్ చైర్మన్ లకు సమాచారమివ్వకుండా పనులను ఎలా ప్రారంభిస్తారని ఎంపీపీ గోమాస శ్రీనివాస్ ఏఈ విశ్వకుమార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అధికారులు తమ ప్రగతి నివేదికలను వినిపించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మహేందర్, జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, తాళ్లగురిజాల పీహెచ్‌సీ వైద్యాధికారి రివాంజలీన, ఏవో వందన, హెచ్ఈవో సమ్మయ్య, సీనియర్ అసిస్టెంట్ కొండయ్య, ఎంపీటీసీలు అమ్మక్క, అంకులు పాల్గొన్నారు.

అధికారి గైర్హాజరు..నిలిచిన ఎన్నిక

- భీమారం వైస్ ఎంపీపీ ఎన్నిక మరోసారి వాయిదా

భీమారం, ఫిబ్రవరి 28: మూడేళ్లుగా ఖాళీగా ఉన్న భీమారం మండల పరిషత్ ఉపాధ్యక్ష పదవికి బుధవారం ఎన్నిక నిర్వహించేందుకు ఈసీ నిర్ణయించింది. ఎన్నికల అధికారిగా జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్యను నియమించింది. కాగా, 11 గంటలకు ఈ ఎన్నిక నిర్వహిస్తామని ముందుగా అధికారులు చెప్పారు. మధ్యాహ్నం ఒంటి గంట దాటినా ఎన్నికల అధికారి చిన్నయ్య హాజరు కాలేదు. దీంతో ఎంపీడీవో రాధా రాథోడ్ జడ్పీ సీఈవో వీ గణపతికి సమాచారం అందించారు. ఆయన కలెక్టర్ బదావత్ సంతోష్ దృష్టికి తీసుకెళ్లి, వెంటనే భీమారం ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు. కాగా, ఎన్నిక నిర్వహించాల్సిన అధికారే గైర్హాజరు కావడంపై ఎంపీపీ చెఱుకు దీపికారెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను పాటించకపోవడం పై మండిపడ్డారు. ఆ తర్వాత ఎంపీపీతో పాటు కాజీపల్లి ఎంపీటీసీ రూప అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఎంపీపీ తెలిపారు. కాగా ఈ ఎన్నికకు భీమారం (1) ఎంపీటీసీ చేకూర్తి సరోజన గైర్హాజరయ్యారు. కాగా, మధ్యాహ్నం 2 గంటలకు ఎన్నికల అధికారి చిన్నయ్య కార్యాలయానికి చేరుకున్నారు. తన కూతురు ఆరోగ్యం బాగా లేదని, రాత్రి దవాఖానకు తరలించామని, ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు జడ్పీ సీఈవోకు తెలిపారు.

ఘనంగా టైలర్స్ డే వేడుకలు

చెన్నూర్, ఫిబ్రవరి 28: చెన్నూర్ పట్టణంలో మేరు సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ డే సందర్భంగా ప్రభుత్వ దవాఖానలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గట్ల చందర్, ఆర్ శ్యామ్‌సుందర్, పెండ్యాల లింగన్న, నౌనూరి సత్యనారాయణ, అడుప సూర్యనారాయణ, పెండ్యాల శ్రీనివాస్, ఎన్న సత్యం, బాపు, అడుప భాస్కర్, పెండ్యాల మారుతి, అడుప శ్రీనివాస్, వివేక్ పాల్గొన్నారు.

కాసిపేట, ఫిబ్రవరి 28 :సోమగూడెం భరత్ కాలనీ చౌరస్తాలో కుట్టు మిషన్ రూపకర్త విలియన్స్ హో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ యజమానులు ఆడెపు పరమేశ్వర్, మాటేటి రాజమొగిళి, టైలర్ వర్కర్స్ సూరం రాజిరెడ్డి, శేఖర్, రవీందర్, స్థానికులు శేఖర్, తిరుపతి, పున్నం తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి, ఫిబ్రవరి 28:మందమర్రి మార్కెట్‌లో మేరు కుల సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వ్యాపార సం ఘం అధ్యక్షుడు తమ్మిశెట్టి విజయ్ కుమార్, మేరు కుల సంఘం పట్టణ అధ్యక్షుడు రాయబారపు వెంకన్న, గౌరవ అధ్యక్షుడు రాయబారపు జనార్దన్, మేరు సంఘం పట్టణ నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.

సింగరేణి

కార్మికుడి మృతిపై ఎస్ఆర్పీ 3పై సంతాప సభ

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 28 : శ్రీరాంపూర్ ఏస్ఆర్పీ 3గనిపై బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సపోర్ట్‌మెన్ కార్మికుడు అహ్మద్ పాషా మృతిపై అధికారులు, నాయకులు, కార్మికులు సంతాపసభ నిర్వహించారు. కార్మికుడి కుటుంబానికి ప్రమాద బీమా రూ.కోటితో పాటు ఇతర బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ సంతోష్‌కుమార్, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గరిగె స్వామి, పిట్ కార్యదర్శి పెట్టం శ్రీనివాస్, నాయకులు కుమారస్వామి, గోపాల్‌రెడ్డి, సుధాకర్, గణపతి, మహేశ్, మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏజీఎంకు సన్మానం

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 28 : శ్రీరాంపూర్ ఏరియా డీవైజీఎంగా పనిచేస్తున్న నికోలస్‌కు యాజమాన్యం ఏజీఎం (ఎడ్యుకేషనల్)గా ఉద్యోగోన్నతి కల్పించింది. ఈ సందర్భంగా బుధవారం జీఎం ఆఫీస్‌లో ఏజీఎం నికోలస్‌ను డీవైజీఎం అరవిందరావు శాలువాలతో సన్మానించారు. కార్పొరేట్ ఎడ్యుకేషనల్ డిపార్ట్‌మెంట్‌కు ఏజీఎంగా బదిలీపై వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీవైజీఎం రాజేశ్వర్‌రావు, డీవైపీఎం రాజేశ్వర్‌రావు, రాజ